నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 26 జనవరి 2025 | www.navatelangana.com



కదం తొక్కిన ఎర్ర సైన్యం





- ఉప్పెనలా కదిలొచ్చిన శ్రమజీవులు
- చీమల్లా బారులు తీరిన రెడ్ ఆర్మీ
- ఆటా-పాటా-దర్వులతో ర్యాలీ
- ప్రజా ప్రదర్శనతో ఎరుపెక్కిన సంగారెడ్డి
- ప్రదర్శన, బహిరంగ సభ సక్సెస్...జోష్ నింపిన నేతల ప్రసంగాలు
- బీజేపీ ఆటలు సాగవు: తమ్మినేని హెచ్చరిక
- పీడిత వర్గ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ: చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎర్ర సైన్యం కదం తొక్కింది. ఎర్రజెండా సభలకు చీమల దండులా రెడ్ ఆర్మీ కదిలొచ్చింది. ఆటా-పాటలతో ఆడుతూ పాడుతూ డప్పుల దర్వులు, కోలాట నృత్యాలు, విచిత్ర విషాదారణతో ప్రదర్శనగా సాగారు. సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) మహాసభల సందర్భంగా శనివారం నిర్వహించిన ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ సంగారెడ్డి ఎరుపెక్కింది. కార్మికులు, కర్షకులు, రైతులు, వృత్తిదారులు, మహిళలు, యువకులు వేలాది ప్రదర్శనలో పాల్గొన్నారు. పీఎస్ఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభ సక్సెస్ అయ్యింది. జాతీయ, రాష్ట్ర నాయకుల ప్రసంగాలు పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపాయి. సంగారెడ్డి సీపీఐ(ఎం) చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహించిన సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ అత్యంత విజయవంతంగా సాగింది. తెలంగాణ గడ్డపై బీజేపీ ఆటలు సాగనియ్యమని, సరళీకృత విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పీడిత వర్గ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని నేతలు స్పష్టం చేశారు. సంగారెడిలో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో ఆ దిశగా ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తామని ప్రకటించారు.

బహిరంగ సభ సక్సెస్

సీపీఐ(ఎం) నిర్వహించిన భారీ బహిరంగ సభ సక్సెస్ అయ్యింది. పార్టీ శ్రేణులు, కార్మికులు, కర్షకులు, కార్యకర్తలు, నాయకులు వేలాదిగా తరలివచ్చారు. పీఎస్ఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సభకు కిక్కిరిపోయేలా జనం హాజరయ్యారు. పారిశ్రామిక ప్రాంతంలోని వేలాది మంది కార్మికులు ఉక్కు క్రమశిక్షణతో పార్టీ పిలుపు మేరకు బహిరంగ సభకు హాజరయ్యారు. కుర్చీలు నిండిపోవడంతో రోడ్లు సైతం కామ్రేడ్స్‌తో నిండిపోయాయి. ఎర్రజెండా నాయకత్వంలో సీపీఐ(ఎం) ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక పోరాటాలు జరిగాయి. 12 వేల ఎకరాలు నిమ్జ్ పేరిట లాక్కుంటే సీపీఐ(ఎం) నిర్వాసితుల పక్షాన పోరాడి న్యాయం చేసింది. ఆ ప్రాంతం నుంచి భారీ ఎత్తున కార్మికులు, నిర్వాసితులు పేదలు సభకు వచ్చారు. పటాన్‌చెరు, జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, కొండాపూర్, ఆందోల్, పుల్కల్, హత్నూర, నారాయణఖేడ్, మెదక్, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, చేర్యాలతో పాటు సంగారెడ్డి జిల్లా సమీప ప్రాంతాల నుంచి సీపీఐ(ఎం) సభకు వేలాదిగా తరలి వచ్చారు. భారీ బహిరంగ సభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు, జూలకంటి రంగారెడ్డి పార్టీ శ్రేణుల్ని ఉత్సహా పరుస్తూ మాట్లాడారు. రాబోయే కాలంలో మిలిటెంట్ పోరాటాలు చేయనున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగనీయబోమని, రాష్ట్ర మహాసభల్లో బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని తమ్మినేని ప్రకటించారు.

డప్పుల దర్వులు...కోటాల నృత్యాలు

సీపీఐ(ఎం) ప్రజా ప్రదర్శనలో డప్పు కళాకారులు చిందేస్తూ దర్వేశారు. ప్రదర్శన అగ్రభాగాన సాగిన డప్పు కళాకారులు ఎర్రజెండా పాటల ఊపులో ఆడిపాడారు. ఎర్ర దస్తులు ధరించి ప్రత్యేక శిక్షణ పొందిన కళాకారులు ప్రదర్శనకు ఊపుతెచ్చారు. అదే విధంగా మహిళా కళాకారులు దుస్తులు ధరించి కోటాల నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రెండు మూడు కోలాట దళాలు ఎర్రజెండా పాటలపై కోలాట దర్వులేస్తూ ఆడారు. అదే విధంగా ప్రదర్శనలో విచిత్ర వేషాధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదే విధంగా దేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలే కాకుండా కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న సరళీకృత ఆర్థిక విధానాలు, మతోన్మాద పోకడల్ని ఎత్తిచూపులు వేసిన వేషాలు ఆలోచింప చేశారు. భారత రాజ్యాంగానికి ముప్పు వాటిళ్లిన నేపథ్యంలో సీపీఐ(ఎం) రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించింది. ప్రదర్శనలో రాజ్యాంగం చేతబడ్డి ఇద్దరు కళాకారులు అంబేద్కర్ వేషాధారణతో ప్రదర్శనలో ముందు నడిచారు. అదే విధంగా బీజేపీ దేవుళ జపం చేస్తూ మతాన్ని రాజకీయాలకు వాడుతున్న దృష్యం కూడా మతసామరస్యం కోరుకునే వాళ్లను ఆలోచింపచేసింది. సరళీకృత విధానాల వల్ల పేదలు మరింత పేదలవుతున్న తీరు.. హిందూ, ముస్లీం, క్రిష్టయన్ వేషాధారణలో మతసామరస్యాన్ని కోరే సందేశానిచ్చారు. మతోన్మాద బూతం, రైతులు, కనీస వేతనాల్లేని కార్మికులు, హింసకు గురవుతున్న మహిళా వంటి వేషాధారణలు ప్రదర్శనలో ప్రత్యేకంగా నిలిచాయి.

కదం తొక్కిన కార్మిక వర్గం

ప్రజా ప్రదర్శనలో కార్మిక వర్గం కదం తొక్కింది. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న సంగారెడ్డిలో సీపీఐ(ఎం) కార్మిక వర్గం గట్టి పునాధి కల్గి ఉన్నది. అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి కార్మికులకు మెరుగైన వేతనాలు సాధించిపెట్టింది. అందుకే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ప్రదర్శనలో ఎర్రజెండాలు చేతబూని కదం తొక్కుతూ కదిలారు. శాండ్విక్, తోషిభా, సీబీఎల్, మహింద్రా మహింద్రా, కిర్బీ, టీఐడీసీ, రాక్‌వుల్, పెబ్‌పెన్నార్, పిరామల్‌ఫార్మా ఫెఫ్సీ, న్యూలాండ్, పదుల సంఖ్యలో ఉన్న బీరు, ఫార్మా పరిశ్రమలకు చెందిన వేలాది మంది కార్మికులు ప్రదర్శన, సభలో పాల్గొన్నారు. అదే విధంగా అసంఘటిత రంగంలోని హమాలీ, ట్రాన్స్‌ఫోర్ట్, భవన నిర్మాణ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. భూ నిర్వాసితులు, రైతులు, గ్రామీణ, పట్టణ పేదలు, ఇళ్ల స్థలాల పోరాటంలో పాల్గొన్న పేదలు అత్యధికంగా ర్యాలీకి తరలి వచ్చారు. ఈ ప్రదర్శనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, రాష్ట్ర నాయకులు జే.మల్లిఖార్జున్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, మాజీ కార్యదర్శి ఎ.మల్లేశం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, రామచంద్రం, కె.రాజయ్య, అతిమేల మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సిములు, మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.మల్లేశం, బసవరాజ్, మహేందర్, బాలమణి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్, ఎల్లయ్య, సత్తిరెడ్డి, సంగారెడ్డి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్, ఎం.యాదగిరి, మహిపాల్, నాగేశ్వర్‌రావు, కృష్ణ, విద్యాసాగర్, పాండురంగారెడ్డి, బాగారెడ్డి, రాజిరెడ్డి, అశోక్, అనిల్, రమేష్‌గౌడ్, మహేష్ పాల్గొన్నారు.



నేటి నుంచి రాష్ట్ర మహాసభలు ప్రారంభం

గోకుల్ గార్డెన్‌లో ప్రతినిధుల సభలు
ముస్తాబైన మహాసభల ప్రాంగణం
ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కార్యదర్శి ప్రకాశ్‌కరత్
పరిశీలకులుగా పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, విజయరాఘవన్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు ఆదివారం స్థానిక గోకుల్ గార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రతినిధుల సభలు జరిగే ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. జాతీయ, రాష్ట్ర నాయకత్వంతో పాటు సభలకు హాజరుకానున్న ప్రతినిధులు, ఆహ్వానితులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఆర్చీలు, హోర్డింగ్స్, ఎర్రజెండాలతో గోకుల్ గార్డెన్ ఏరియా అంతా అరుణకాంతుల మయంగా మారింది. మహాసభల ప్రారంభం సందర్భంగా పార్టీ జెండావిష్కరణ కార్యక్రమముంటుంది. ప్రజా పోరాటాల్లో అమరులైన వీరుల స్మారకంగా ప్రత్యేకంగా స్థూపం ఏర్పాటు చేశారు.

ప్రారంభ సభకు ప్రకాశ్‌కరత్

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను ఆ పార్టీ జాతీయ కార్యదర్శి ప్రకాశ్‌కరత్ ప్రారంభించనున్నారు. అదే విధంగా సభలో పలువుకు వామపక్ష నాయకులు పాల్గొని సహర్ద సందేశాలివ్వనున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావు హాజరుకానున్నారు. అదే విధంగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, విజయరాఘవన్ ప్రతినిధుల సభల్లో ప్రసంగించనున్నారు. మహాసభల్లో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదించే అవకాశముంది.

పీడిత వర్గ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ



మహాసభల నిర్వహణకు కార్మికుల అండదండలు
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పీడిత వర్గ ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు రాష్ట్ర మహాసభల్లో ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. మహాసభల జయప్రదం చేయడానికి పారిశ్రామిక కార్మిక వర్గం రెండు నెలలుగా మా వెన్నుతట్టి అన్ని రకాలుగా అండదండలు అందజేశారన్నారు. కార్మికుల ఆత్మీయత ఎంతో ఉత్సహాన్ని నింపిందన్నారు. అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు, వ్యవసాయ కూలీలు, రైతులు, పేదలు, పీడిత వర్గం అంతా ఎర్రజెండా కోసం మేమున్నామంటూ సహకరించారన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్జ్ కోసం ప్రభుత్వం 12 వేల ఎకరాల భూముల్ని గుంజుకుంటే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏ పార్టీ కూడా నిర్వాసితుల కోసం మాట్లాడలేదన్నారు. సీపీఐ(ఎం) మాత్రమే నిర్వాసితుల్ని సమీకరించి పోరాడి న్యాయం చేకూర్చామన్నారు. అసైన్డ్ రైతులకు కూడా పరిహారం ఇప్పించామని పేర్కొన్నారు. దేశంలో సీపీఐ(ఎం) ఒక్కటే కార్మిక వర్గ పార్టీగా ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కొట్లాడింది కూడా సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. పారిశ్రామిక కార్మికులను ఐక్యం చేసి చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాలు సంగారెడ్డి జిల్లాలో జరిగాయన్నారు. సంగారెడ్డిలో జరిగే మహాసభలు ఈ ప్రాంత ప్రజా పో రాటాలకు ఊతమిస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కేవల్ కిషన్ ఎర్రజెండా నీడన ప్రజల కోసం పోరాడి ప్రాణాలిచ్చారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు కార్మిక వర్గం నాయకత్వం వహించాల్సిన అవసరముందన్నారు.

ప్రజలకు ధన్యవాధాలు:

గొల్లపల్లి జయరాజు, సీపీఐఎం జిల్లా కార్యదర్శి

సంగారెడ్డిలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, వాటి జయప్రదం కోసం సహకరించిన కార్మికులు, కర్షకులు, రైతులు, పేదలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నిర్వహించిన ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు వేలాదిగా తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ప్రజా ఉద్యమాలు బలపడేందుకు ఈ సభలు దోహదపడతాయన్నారు.

ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని ఏపీహెచ్‌బి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో పనులు చేయించిన ఉపాధ్యాయులు సస్పెండ్ అయ్యారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాలతో ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా శుక్రవారం పాఠశాల సమయంలో పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న రాళ్లు ఇతర సామాగ్రిని విద్యార్థులతో తీయిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాంతో వెంటనే కలెక్టర్ స్పందించి.. సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించింది. విచారణ జరిపిన జిల్లా విద్యాధికారి అందుకు కారణమైన పాఠశాలకు చెందిన ముగ్గురు ఎస్జిటి ఉపాధ్యాయులు మంజుల, శారద, నాగమణిలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత సమస్యపై కార్మిక శాఖ అధికారులతో విచారణకు కలెక్టర్ ఆదేశించారు.



కొత్తగా పాస్‌బుక్ వచ్చిన వారు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-న్యాల్‌కల్

2025 జనవరి 1 తేదీ వరకు కొత్తగాపట్టాదారు పాస్‌బుక్ వచ్చిన రైతులందరూ రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలని రేజింతల్, చాల్కి క్లస్టర్ ఏఈఓ సనిత్‌రెడ్డి సాయికిరణ్ రెడ్డి తెలిపారు. శనివారం రేజింతల్, చాల్కి గ్రామాల్లో రైతు భరోసా దరఖాస్తు స్వీకరణ మొదలైంది. మండలంలోని అన్ని గ్రామాల రైతులు సంబంధిత వ్యవసాయ ఏఈఓలను సంప్రదించి.. దరఖాస్తు ఫామ్, పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ దరఖాస్తు జతపరిచి అందజేయాలన్నారు. రేజింతల్ క్లస్టర్‌లో 270 మంది కొత్త పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన రైతుల జాబితా ఉందని అధికారులు తెలిపారు.



జోగిపేట మీదుగా అమరవీరుల జ్యోతి

నవతెలంగాణ-జోగిపేట

సీపీఐ(ఎం) మహాసభల సందర్భంగా మెదక్ నుంచి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బైక్ ర్యాలీ జోగిపేట మీదుగా సంగారెడ్డి బహిరంగ సభకు చేరుకుంది. జోగిపేటలోని ప్రధాన రహదారిపై అమరవీరుల జ్యోతి పట్టుకొని నినాదాలు చేసుకుంటూ సంగారెడ్డికి వెళ్లారు.

విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

ఎంపీ సురేష్ సెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కల్హేర్



విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని మార్డి గ్రామంలో ఎన్‌హెచ్ఎం ద్వారా రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి, ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించబోయే పంచాయతీ భవనానికి శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో పేదలకే ప్రాధాన్యత ఇస్తున్నామని.. అర్హులైన ప్రతీ ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులను అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీలో పనిచేసి..భూమిలేని రైతులకు ఏడాదికి రూ.12,000 అందిస్తున్నామన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ వీజీ లక్ష్మీనారాయణ ముదిరా జ్, పార్టీ మండలాధ్యక్షులు పోచయ్య, మాజీ ఎంపీపీ మల్లేశం, మచ్చేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుకారం, టీపీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

గుమగుమలాడిన ఆచార్య వంటల పోటీలు

నవతెలంగాణ-జహీరాబాద్



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్ర మాలను నిర్వహించారు. మారుతున్న కాలమాన పరిస్థితు లకు అనుగుణంగా చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలు, ఆధునిక సాంప్రదాయా లకు అనుగుణంగా పలు రకాల స్వీట్స్‌ను విద్యార్థులు తయారు చేశారు. ఈ పోటీలో మొత్తం 114 రకాల వంటలు ప్రదర్శనశాలలో ఉంచారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆహ్వానితులు 'ఆహా ఏమి రుచి తిన్నారా మైమరిచి' అని వంటకాలను ఆస్వాదించారు. అదేవి ధంగా విద్యార్థులు వేసిన రంగవల్లులు విశేషంగా ఆకర్షించా యి. దేశభక్తి గీతాలు, వ్యాసరచన, మెహందీ పోటీలు మొదలైనవి నిర్వహించి.. ప్రతిభ చాటిన వారికి నేడు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్, కళాశాల డైరెక్టర్ ఎం వెంకట్రాంరెడ్డి ,కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నందు గౌడ్, దత్తు నికిత, అధ్యాపకులు నర్సింలు, దీపిక ,శ్వేత, లావణ్య, ఇస్రాత్ సుల్తానా, సల్మా, ఒనిసా, రమేష్, కీర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

బాల కార్మికులతో పని.. కేసులు నమోదు

నవతెలంగాణ-శివ్వంపేట



బాల కార్మికులతో అక్రమంగా పనులు చేయిస్తున్న ఇద్దరు షాపు యజమానులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కార్మిక శాఖ ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా నర్సాపూర్ లేబర్ ఆఫీసర్ సత్యేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బందితో మండల కేంద్రమైన శివ్వంపేటలోని పలు షాపులలో తనిఖీలు చేపట్టగా ఇండియన్ బ్యాంకు పక్కన గల శ్రీకృష్ణ స్వీట్ హౌస్‌లో గత పది రోజులుగా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దిన్ దయాల్ (12) అనే బాలుడిని శ్రీరామ్ కిషోర్ పని చేయిస్తున్నాడని గుర్తించి అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గూడూరు శివారులోని ప్రసన్న కుమార్ సిమెంట్ బ్రిక్స్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సచిన్ (15) బాలుడితో గూడూరు గ్రామానికి చెందిన నర్సగారి యాదగిరి పని చేయిస్తున్నాడని నర్సాపూర్ లేబర్ ఆఫీసర్ సత్యేంద్ర ప్రసాద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా

- పారిశ్రామికవాడలో 4 ఎకరాల 10 గుంటలు ఏమైంది?
- ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పులగూర్ల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం పారిశ్రామికవాడలో దర్గాగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు పులగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు. పారిశ్రామిక వాడలో అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మించి దర్గాగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత తతంగం జరుగుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉన్నదన్నారు. స్థానిక సర్వే నెంబర్ 175లో నాలుగు ఎకరాల 10 గుంటలు భూమి కబ్జాకు గురైందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో నిర్వాహకులు ఓ చిన్న గదిని ఏర్పాటు చేసి ఇదే అదునుగా భావించి దాదాపు నాలుగు ఎకరాల 10 గుంటల భూమిని ఆక్రమించేందుకు స్కెచ్ వేశారన్నారు. ఇప్పటికే గది నిర్మాణం పేరిట రిజిస్ట్రేషన్ పూర్తి చేయడమే కాకుండా అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించి అందులో గోదాం ఏర్పాటు చేశారని, దర్గాగా మున్సిపల్ ఆదాయానికి సదరు నిర్వాహకులు గత ఐదేళ్లుగా తక్కువ మొత్తంలో ఆస్తిపన్ను చెల్లిస్తూ బురిడీ కొట్టిస్తున్నా రన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిద్రమత్తును వీడి ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాల నుంచి కాపాడిన భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించు కోవచ్చని సూచించారు. కాగా ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆలుగడ్డ పంటపై క్షేత్ర దినోత్సవం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆలుగడ్డ పంటలో చిన్న చిన్న మెళకువలు పాటిస్తే అధికోత్పత్తి సాధ్యమని ఏరువాక శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ అన్నారు. మండలంలోని రంజోల్ గ్రామంలో ఏరువాక కేంద్రం(డీఏటీటీసీ) సంగుపేట్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారి.. ఆలుగడ్డ, పుచ్చకాయ, శనగ పంటలను శనివారం పరిశీలించారు. ఏరువాక కేంద్రం-సంగుపేట్ ఆధ్వర్యంలో ఆలుగడ్డ పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త (కో ఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ.. ప్రస్తుతం ఆలుగడ్డ పంటలో చేపట్టాల్సిన కోత అనంతర జాగ్రత్తలు వివరించారు. శనగ పంటలో శనగపచ్చ పురుగు గమనించామని.. దాని నివారణకు లీటర్ నీటికి క్లోరంత్రినిలిప్రోల్ 0.3 మీ.లీ పిచికారి చేయాలన్నారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ.. ఉద్యాన పంటల్లో తీసుకో వాల్సిన యాజమాన్య పద్ధతులు, పుచ్చకాయ పంటలో సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్, ఏరువాక కేంద్రం శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాత పంటల్లోనే పోషక విలువలు



నవతెలంగాణ-జహీరాబాద్

పాత పంటల్లోనే పోషక విలువలు ఉంటాయని కేవీకే డీడీఎస్ మట్టి పరిశీలన నిపుణుడు ఈ.స్వామి అన్నారు. మంగళంపల్లి మండలంలోని జాబ్‌గారుబోలితాండాలో శనివారం పాతపంటల జాతరకు గ్రామంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటి నుంచి నేటి వరకు గిరిజనులు అత్యంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం వారు తీసుకుంటున్న పోషక లవణాలతో కూడిన పాత పంటల ఆహార పదార్థాలేనన్నారు. గ్రామస్తులు భాజాబజంత్రీలతో ఈ జాతరకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ, పూలమ్మ, అడివమ్మ, శాంతమ్మ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
ఆదివారం | 25 జనవరి 2025 | www.navatelangana.com

'తెలంగాణ ఆగ్రి డాక్టర్స్ అసోసియేషన్' డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

'తెలంగాణ ఆగ్రి డాక్టర్స్ అసోసియేషన్' డైరీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా అందరికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రములో జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్, చైర్మెన్- అగ్రిడ్రాక్టర్స్ అసోసియేషన్. అంబికాసాని, ఏడీఏ ఏ. రాజు, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ ప్రసాద్, ఉష, ప్రవీన, సంధ్య, సుందరి,ఉషశ్రీ, నెలవంక, శ్రీకాంత్, రాహుల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని భవానిపురం వెంకటరమణ కాలనీలో సహగర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అంది ంచిన సంస్థకు అభినందనలు తెలిపారు. భవానిపురం పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సింగూరు నుంచి ఘణాపూర్ ఆయకట్టకు నీటి విడుదల

నవతెలంగాణ-చౌటకూర్

పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసినట్టు జెన్కో అధికారులు తెలిపారు. సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టకు 0.35 టీఎంసీల నీటిని శనివారం ఉదయం 10 :30 నిమిషాలకు అధికారులు విడుదల చేశారు. ఘనాపూర్ ఆయకట్టకు రెండో విడతగా జల విద్యుత్ కేంద్రం ద్వారా 2842 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. కాబట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా పశువుల కాపరులు, గొర్ల కాపరులు, చేపలు పట్టే జాలర్లు నది వైపునకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.



రూ.2,50,000 ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంగం మండలం మచ్నూర్ గ్రామానికి చెందిన నుల్క దేవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా ఆమెకు అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.2,50,000 మంజూరీ చేయించి.. బాధితురాలి కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బాధితురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



డంపింగ్‌యార్డ్ వద్దని కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మున్సిపల్ పరిధిలోగల సిద్దాపూర్‌కాలనీలో 262 సర్వే నెంబర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టాలని మున్సిపల్ ఎజెండాలో పెట్టారు. సిద్దాపూర్, రేజింతల్ అదేవిధంగా గవర్నమెంట్ ఆసుపత్రికి దగ్గర్లో ఉండడం వల్ల అక్కడ డంపింగ్ యార్డ్ పెట్టొద్దని కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,షాజీ, జీటీఆర్, చిరు, ప్రేమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు కార్యాలయాలు ముస్తాబు

నవతెలంగాణ-న్యాల్‌కల్

నేడు గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం మండలంలోని తహసీల్దార్, హద్నూర్ పోలీస్ స్టేషన్, ఎంపీపీ, ఎంఈఓ, విద్యుత్, ప్రభుత్వ ఆసుపత్రి, పీజీ కాలేజ్, గ్రామపంచా యతీలు, ప్రభుత్వ పాఠశాలన్ని ముస్తాబు అయ్యాయి. కాగా అధికారులు, ప్రజాప్రతినిధులుపాల్గొని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.



రేజింతల్ పాఠశాలలో ఏర్పాట్లపై సమావేశం..

రేజింతల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం గురునాథ్, పాఠశాల చైర్మెన్ రామేశ్వరి బసయ్యస్వామి పర్యవేక్షణలో గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెండా పండుగకు విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సంగమేశ్వర్, జైసింగ్, సరిత తదితరులున్నారు.



ఓటర్ల చేతుల్లోనే దేశ భవిష్యత్..

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



- ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

దేశ భవిష్యత్ యువత, మహిళా ఓటర్ల చేతుల్లోనే ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా ఐసీసీ ఆడిటోరియంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని (మన ఓటు -మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్) ఓటు ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమన్నారు. 18-21 ఏండ్ల యువత 4 శాతం ఓటర్లుగా నమోదై ఉండాలని జనాభా లెక్కలు చెబుతున్నా యన్నారు. భారత ఎన్నికలసంఘం, జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని 25 జనవరి 2011లో జరుపుకోవ డం ప్రారంభించి నేటికీ 15ఏండ్లు పూర్తయిందన్నారు. పాలసీ మేకింగ్‌లో పాత్ర ఉండాలంటే, ప్రతి ఒక్కరూ తప్ప కుండా ఓటు వేయాలన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. కొత్త ఓటర్ నమోదుకు బూత్ లెవెల్ అధికారి/ తహసీల్దార్ కార్యాలయం, ఎన్నికలసంఘం ఆన్లైన్ పోర్టల్‌లలో ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అనం తరం ఉద్యోగులు, విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయిం చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం 2025పురస్కరించుకొని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ సిటిజ న్లను సన్మానించారు. నూతనంగా ఓటర్లుగా నమోదుచేసు కున్న వారికి ఓటర్‌గుర్తింపు (ఈపిఐసి)కార్డులను కలెక్టర్ అందించారు.

అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి ఐబి నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు . ఆయన మాట్లాడుతూ యువతను తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని ప్రేరేపించారు. రాజ్యాంగబద్ధంగా భారత ఎన్నికల సంఘం ఏర్పడిందని అన్నారు. తమ ఓటు హక్కును వినియోగిం చడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్‌ఓ పద్మజారాణి, పీడీ డీఆర్డీఏ జ్యోతి, డీఏఓ శివ ప్రసాద, జీఎం డీఐసీ తుల్జానాయక్, ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, ఏవో పరమేష్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఆంథోనీ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : 18 ఏండ్లు నిండిన ప్రతీ పౌరుడికి ఓటు హక్కు కల్పించినట్టు ఆర్డీవో రాంరెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక డిగ్రీ కళాశాలలో ఓటు విలువను డిగ్రీ కళాశాల విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఓటర్ డే ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అస్లాం ఫారుకి, అధ్యాపకులు,మైనార్టీ రెసిడెన్షియల్ అల్గోల్ పాఠశాల ప్రిన్సిపాల్ రాములు విద్యార్థులు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీలోని బీరంగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవంలో తహసీల్దార్ రాధ పాల్గొని మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్నికల్లో.. నామినేషన్ ప్రారంభం నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని తెలిపారు. మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని పేర్కొన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

న్యాల్‌కల్ : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా న్యాల్‌కల్ గ్రామంలో తహసీల్దార్ భూపాల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు ఎంతో కీలకమన్నారు. 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, రెవెన్యూ సిబ్బంది అశోక్, విజయ్, అంగన్వాడీ, స్థానిక గ్రామస్తులున్నారు.

కోహిర్ : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ బాలశంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు అంగన్వాడీ, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఠాణా చౌరస్తా మీదుగా తహసీల్దార్‌ల్ కార్యాలయానికి ర్యాలీ సాగింది. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. 2025 జనవరి 1న వరకు 18 ఏండ్లు నిండిన వారు తప్పకుండా ఓటరుగా నమోదు చేసకో వాలన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని ఎవరూ హరించొద్దన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సత్తార్ ఇంచార్జి ప్రిన్సిపాల్ హైస్కూల్ సత్య నారాయణ, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హెచ్.హీరామన్ తదితరులు పాల్గొన్నారు.









సాగు భూములకే రైతు భరోసా

- సాగుకు యోగ్యత లేని భూములు ఏరివేత
- కొండాపూర్ మండలంలో 368.18 ఎకరాలు గుర్తింపు

నవతెలంగాణ-కొండాపూర్



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సీజన్లు రైతులకు పంట సాగు పెట్టుబడి సాయం అందలేదు. పెట్టుబడి సాయం ఏ భూములకు ఇవ్వాలి, ఎన్ని ఎకరాలకు ఇవ్వాలన్న సందిగ్ధంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎట్టకేలకు ఒక నిర్ణయానికి వచ్చింది. సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకా కుండా సాగుకు యోగ్యం కాని భూముల సర్వే చేపట్టి గుర్తించింది. కాగా సాగులో ఉన్న భూములకు మాత్రమే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటినుంచి రైతుభరోసాఅందిస్తామని ప్రభుత్వం చెబుతోంది.

సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలంలో 18,799 పట్టాదారు పాస్‌బుక్కులు ఉన్నాయి. మొత్తంగా 28,729.33 ఎకరాల భూమి ఉన్నది. అయితే ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సర్వేలో.. ఇక్కడ 368.18 ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూములు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కాగా ఆ భూములకు రైతు భరోసా అమలు జరగదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాసుబుక్కు ఉంటే రైతుబంధు వచ్చేది. సాగుకు యోగత్య లేని భూములు, రాళ్ల రప్పలు, చెట్లు పుట్టలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లు కూడా పంటసాగు పెట్టుబడి సాయం అందుతున్నదని పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అయితే అలాంటి భూములకు పెట్టుబడి సాయం అక్కర్లేదని.. సాగులో ఉన్న భూములకే సాయం అందించనున్నది.

ఏడాదికి రూ.12 వేలు మాత్రమే..

అసెంబ్లీ ఎన్నికలప్పుడు రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఆహా ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత.. ఆర్థిక స్థితిగతుల పేరుచెప్పి ఎకరాకు రూ.12 వేల చొప్పున సాయం అందజేయనున్నట్టు ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి సూర్య కృష్ణ

నవతెలంగాణ-జహీరాబాద్



విద్యార్థి దశ నుంచే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ సూరి కృష్ణ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకా కుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమిం చడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెబుతూ ఉండాలన్నారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్నా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.ఈకార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయ వాదులు సోమశేఖర్, విజయ్ కుమార్, రుద్రయ్య స్వామి, రాఘవేంద్ర నాయక్, రామకృష్ణ జోషి, బుజ్జమ్మ లావణ్య, నాజియా ఫిరదోజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇండ్ల' వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కేటయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని దివ్యాంగుల జెఏసీ ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో పరమేష్‌కి శనివా రం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాం గుల జెఏసీ కన్వీనర్ అమిదిపురం మహేష్ కుమార్, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడు తూ.. 2018లో ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం వికలాంగులకు ప్రభుత్వం అమలు చేసే అభి వృద్ధి, సంక్షేమ పథకల్లో ఐదు శాతం రిజర్వే షన్‌లు కల్పించా లని స్పష్టంగా ఉందన్నారు. జీ.ఓ ప్రకారం జిల్లాలోని వికలా ంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం ఇండ్లు కేటాయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. దానికి జిల్లాలోని ఎంపీ డీఓలు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అంత్యోదయ రేషన్‌కార్డుల్లో కూడా వికలాంగులకు ప్రాధాన్యం ఇచ్చి,రాజ్యాంగం కల్పించిన చట్ట బద్ధ హక్కులు కాపాడా లని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జెఏసీ నాయకులు వెంకటేష్, రమేష్, సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలకు కేటాయించిన భూమిని ఎస్సీలకే కేటాయించాలి

నవతెలంగాణ-జోగిపేట

గత 25 ఏండ్ల క్రితం నేరడిగుంట గ్రామంలో ఎస్సీలకు కేటాయించిన ఐదు ఎకరాల భూమిని ఎస్సీలకే కేటాయించాలని గ్రామ దళితులు పరిపూర్ణ తదితరులు అందోల్ తహసీల్దార్ విష్ణుసాగర్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల నేరేడుగుంట గ్రామ సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎస్సీల భూమిని ప్లాట్లుగా అందరికీ ఇచ్చేలా సర్వే చేయాలని ఆదేశించడం తగదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద ఎస్సీల కోసం తీసుకున్న భూమిని వారికే ఇవ్వాలన్నారు.

వాడీవేడిగా సదాశివపేట సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-సదాశివపేట

మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సదాశివపేట పురపాలక సంఘం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ఈ సమావేశం ఎజెండాలో 83 అంశాలు పొందుపరిచి చర్చ జరిపారు. సమావేశం ప్రారంభం కాగానే.. ఎంకేపల్లిరోడ్‌లో ఉన్న డంపింగ్‌యార్డ్ పూర్తిగా నిండిపోవడంతో, సిద్దాపూర్ సర్వేనెంబర్ 260లో డంపింగ్ యార్డ్ మార్చుటకు ప్రతిపాదించిన అంశానికి పలువురు కౌన్సిలర్‌లు అభ్యంతరం తెలిపారు. దాంతో పొందుపరిచిన అంశాన్ని ఎజెండా నుంచి తొలగించారు. అనంతరం 3వ వార్డు కౌన్సిలర్ చౌదరి ప్రకాష్ మాట్లాడుతూ.. తమ వార్డు పేరును అంబేద్కర్ కాలనీగా మార్చాలని కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపిన వినతిపత్రాన్ని చైర్‌పర్సన్‌కు అందజేశారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వెంటనే కుక్కలను తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు తెలిపారు. రేపటితో కౌన్సిల్ పదవి కాలం ముగిస్తుండడంతో మున్సిపల్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతాగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ కౌన్సిలర్‌లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శివంపేట పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయురాలు



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా వేదశ్రీ శనివారం బాధ్యతలు చేపట్టారు. 317 జీ.వోలో భాగంగా మెదక్ జిల్లా నుంచి స్పౌజ్ బదిలీల్లో భాగంగా వేద శ్రీ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లేశం, పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ.. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న తహశీల్దార్



నవతెలంగాణ-చేగుంట

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదని తహశీల్దార్ నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రఘుపతి, చల్లా లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. తహశీల్దార్, ఎంఈఓ నీరజ, విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నారాయణ మాట్లాడుతూ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాక్ పోలింగ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఓటు ప్రాధాన్యత, ఏ విధంగా ఓటు వేయాలో విద్యార్థులు నేర్చుకుంటారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. మద్యం, డబ్బుకు బానిస కాకుండా అమూల్యమైన ఓటు హక్కును ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రమా, రమాదేవి, సురేందర్, భవాని, వెంకటేష్, శ్రీవాణి, రేఖ, శారద, ఉమాదేవి,ఉమా మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓల పెండింగ్ గౌరవ వేతనాలివ్వండి



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో పోలింగ్ బూత్ లెవల్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం డిమాండ్ చేశారు. గౌరవ వేతనాల కోసం మండల తహసీల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందించారు. అనంతరం వీరేశం మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఎంతటి పని భారం ఉన్నప్పటికీ కూడ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల బీఎల్‌ఓలుగా విధులు కూడ నిర్వర్తించారని, కానీ అంగన్వాడీలకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇంతవరకు అందించలేదన్నారు. బీఎల్‌ఓగా అంగన్వాడీ టీచర్లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గౌరవ వేతనాన్ని 8 వేల రూపాయలకు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరగా గౌరవ వేతనాన్ని అందించేలా కృషి చేయాలని తహసీల్దార్‌కు విన్నవించినట్లు ఆయన తెలిపారు.

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు







నవతెలంగాణ-మెదక్

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం ఓటరు అవగాహన కార్యక్రమ ర్యాలీని స్థానిక పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా స్టేడియం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికలు చేపట్టామన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. రాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్ డిఆర్ఓ, భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ విభాగం డిప్యూటీ తాహసిల్దార్ నవీన్, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సీనియర్ సిటిజన్స్ , వివిధ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

జాతీయ ఓటు హక్కు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులచే ఓటర్ అవగాహన ర్యాలీని మండల విద్యాధికారి సాంగని యాదగిరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు విలువను ప్రజలకు తెలియజేశామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలంటే ఓటు తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, రమేష్, శ్రీనివాస్ చారి, వెంకటస్వామి, సుచరితరాణి, ప్రవీణ్, దేవయ్య, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

15వ, జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండల కేంద్రాల్లో హైస్కూల్ ప్రాంగణం నుంచి ప్రధాన వీధుల గుండా శనివారం హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తహశీల్దార్‌తో కృష్ణతో పాటు సిబ్బంది, బిఎల్‌వోలు భారీ ర్యాలీ నిర్వహించారు. నిష్పక్షపాతంగా ఓటు వేస్తాం ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని నినాదాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణ మాట్లాడారు. ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో మన దేశ సంప్రదాయాలను గౌరవిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

బడి బయట పిల్లల్ని పాఠశాలలకు పంపించాలి

ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మణ్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బడి బయట పిల్లల్ని పాఠశాలలకు పంపించాలని పుట్టకొట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మణ్ కోరారు. గ్రామంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటూ ఇతర కారణాలతో చదువుకు దూరంగా ఉన్న పిల్లలను పాఠశాలలకు పంపించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. సిఆర్పిలు కన్యాలాల్, స్వాతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేసిన కలెక్టర్



నవతెలంగాణ-తూప్రాన్

జనవరి 25న 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు రాహుల్ రాజ్ తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ నెల 23న నిర్వహించిన చిత్రలేఖనం, పాటల పోటీలలో గీతా స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి బహుమతులు సాధించారు. చిత్రలేఖనం పోటీలో బి. వైష్ణవి (తొమ్మిదవ తరగతి), పాటల పోటీలో కె.సాయి మణికంఠ (ఎనిమిదవ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ సి. హెచ్.వెంకట కృష్ణారావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జాతీయ స్థాయి క్యారం పోటీలకు తూప్రాన్ ఉద్యోగి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న నూతికంటి సతీష్ మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే జాతీయ స్థాయి క్యారం పోటీలకు రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 17 నుంచి 22 వరకు జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి క్యారమ్ పోటీలకు ఆరుగురి సభ్యులకు రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక చేసింది. రాష్ట్ర స్థాయి జట్టులో ఎస్.సతీష్ ఎంపికైనట్లు ఎంపీడీఓ కె.శేషాద్రి తెలిపారు. సతీష్‌ను ఎంపీడీవో కె.శేషాద్రి ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సంతోష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుహాసిని, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలకు ద్వితీయ బహుమతి



నవతెలంగాణ-మెదక్

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మెదక్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పాటల పోటీలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి నయమత్ బేగం ద్వితీయ స్థానం వచ్చింది. అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రశంసపత్రం, మెమెంటో అందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజిరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు రేఖ, ప్రశాంత, నర్సింలు పాల్గొన్నారు

11వ వార్డులో వీధిదీపాలు ప్రారంభించిన చైర్ పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషితో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బ్రాహ్మణపల్లి, పడాలపల్లి గ్రామాల సౌకర్యార్థం వీధిలైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం హైదర్ గూడలో కొత్త డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమమే తమ లక్ష్యం

- జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

పోలీస్ సిబ్బంది సంక్షేమమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో హెూం గార్డ్ ఆఫీసర్‌లకు పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైఫ్ ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తపాలా జీవిత బీమాను తీసుకోవాలని సూచించామన్నారు. ఈ పథకం ద్వారా ఏదైనా ప్రమాదానికి గురైన వారికి పూర్తి ప్రీమియమ్ డబ్బులు వస్తాయన్నారు. తక్కువ ప్రీమియం తో ఎక్కువ లాభాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ డిఎస్పి. రంగ నాయక్, ఆర్ ఐ శైలేందర్ , ఆర్ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టులో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్ 2 (కే.ఏ.టి)లో ఉత్తమ ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ రామకృష్ణారావు శనివారం తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లో 13 మంది విద్యార్థులకు నగదు బహుమతి, 49 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్, 67 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకుంటారని తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో మొత్తం 129 విద్యార్థులు ఈ పరీక్షలో అర్హత సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ రామకృష్ణారావు, ఏజిఎం జివి.రమణ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ రవి, డీన్ అశోక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సి అండ్ ఐకాన్ ఇన్చార్జ్ రాజేష్, ఉపాధ్యాయులు ప్రసాద్,శ్రీధర్ శేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విరమించిన రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-నిజాంపేట

గత 15 రోజుల నుంచి నస్కల్ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శనివారం పద్మశాలి సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలో కూర్చుండగా, మండల కాంగ్రెస్ నాయకులు చొప్పెట ముత్యం రెడ్డి వచ్చి దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నస్కల్ రోడ్డు విషయాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వివరించగా 15 రోజులలో బీటీ రోడ్డు వేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారని తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పనులు జరగలేదని, గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఏది ఏమైనప్పటికీ స్పెషల్ ఫండ్స్ తీసుకువచ్చి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, బక్కన్న గారి లింగం గౌడ్, బాజే రమేష్. అజయ్, వై వెంకటేశం, భూపతి రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రామచందర్, రమావత్ శ్రీనివాస్, సులేమాన్, లచ్చిరెడ్డి, జలంధర్, బాలరాజ్

సాయుధ రైతాంగ ప్రాణ త్యాగాల సాక్షిగా సీపీఐ(ఎం) పోరాటాలు

- సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం
- కొల్చారం మండలం రంగంపేటకు చేరిన అమరవీరుల జ్యోతి యాత్ర



నవతెలంగాణ-కొల్చారం

ప్రజా సమస్యల పరిష్కారానికై సాయుధ రైతాంగ పోరాటాలు చేసిన అమరుల సాక్షిగా సిపిఎం పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సీపీఎం 4వ మహాసభల సందర్భంగా మెదక్ జిల్లాలోని కామ్రేడ్ కేవల్ కిషన్ పొలంపల్లి సమాధి వద్ద ప్రారంభమైన జ్యోతి యాత్ర కొల్చారం మండలం రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి మీదుగా రంగంపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏ మల్లేశం మాట్లాడారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు బైక్ ర్యాలీగా అమరవీరుల జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర మెదక్ జిల్లాలోని కామ్రేడ్ కేవల్ కిషన్ పొలంపల్లి సమాధి వద్ద నుంచి ప్రారంభమైన చిన్న శంకరంపేట, కొల్చారం మండలాల మీదుగా వెళ్తూ జోగిపేట నుంచి సంగారెడ్డికి చేరుతుందని తెలిపారు. మహాసభల సందర్భంగా రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. సాయిధరైతంగ పోరాటంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని, అమరుల సాక్షిగా అమరవీరుల జ్యోతిని ప్రారంభించడం జరిగిందన్నారు. దేశ, రాష్ట్ర సమస్యల మీద సీపీఎం పోరాటం చేయడంతో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలిపారు. అలాగే కామ్రేడ్ కేవల్ కిషన్ పోరాట స్ఫూర్తిని మెదక్ జిల్లాలో కొనసాగిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల పోలంపల్లి గ్రామ శివారులో ఉన్న కేవల్ కిషన్ సమాధుల వద్ద శనివారం సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యులు ఏ. మల్లేశం, బాలమణి, కామ్రేడ్‌లతో కలిసి నివాళులు అర్పించా రు. అనంతరం నినాదాలు చేస్తూ, బైకు ర్యాలీ నిర్వహించారు. మహాసభలకు ఇక్కడి నుంచి తరలి వెళ్లారు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ప్రజావ్యతిరేక పోరాటాల సభలు

- సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి మల్లేశం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

సంగారెడ్డిలో ప్రజా వ్యతిరేక పోరాటాల సభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మల్లేశం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు సంగారెడ్డిలో శనివారం ప్రారంభమయ్యాయని తెలిపారు. మెదక్ జిల్లా కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కేవలం కిషన్ విగ్రహం పొలంపల్లి నుంచి అమరవీరుల జ్యోతిని ప్రారంభించామని తెలిపారు. బైకు ర్యాలీతో మెదక్, కొల్చారం, రంగంపేట, జోగిపేట, సంగారెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ పోలీస్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ బృందాకరత్‌కు ఈ జ్యోతిని అందజేయనున్నట్లు తెలిపారు. మహాసభలు జనవరి 25 నుండి 28 తారీకు వరకు కొనసాగుతా యన్నారు. గతంలో ప్రజల కోసం పోరాడిన కమ్యూనిస్టుల అమరవీరుల సాక్షిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక సమస్యలను లేవనెత్తి ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో దేశంలో ఉన్న ప్రజా వ్యతిరేక సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయబో తున్నట్లు తెలిపారు. కార్మికులు ఉద్యోగులు కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ అని తెలి యజేశారు. సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ అని అన్నారు. సంగారెడ్డిలో మొదటి రోజు జరిగే బహిరంగ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ ప్రకాష్ కారన్, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి కామ్రేడ్ పినరయ్ విజయన్, కామ్రేడ్ బి వి రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ తమ్మినేని వీరభద్రంతో పాటు కేంద్ర రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదంలో అన్ని వర్గా ల వారు, ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది

- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్



నవతెలంగాణ-మెదక్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభిం చాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లను అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో పశువుల ఆరోగ్యాన్ని కాపాడుటకు, పాడి సంపద పెంపు కోసం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి సంధ్యారాణి అన్నారు. జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సహకారంతో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంలో గోపాలమిత్ర సూపర్ వైసర్ మన్నెగల్ల సత్యనారాయణతో పాల్గొని పశువులకు ఉచితంగా నట్టల మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వైద్య శిబిరంలో గోపాలమిత్ర ద్వారా గ్రామంలోని 56 గేదెలు, ఆవులకు చూడి పరీక్షలు, 12 గేదెలలో ఉచిత కృత్రిమ గర్భధారణలు, 21 దూడలకు సంబంధించి నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినదని ఆమె అన్నారు. పశువులలో వచ్చే ప్రతి వ్యాధిని నయం చేయడం కోసం గ్రామలలో పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, పోచన్ రావు, తిరుపతి రావు, మంగేష్, నర్సిములు యాదవ్, చింటూ యాదవ్, బంటి, విఎల్‌ఓ రమాదేవి, గోపాలమిత్ర గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే ప్రధాన ఆయుధం

- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే అవగాహన ర్యాలీ
- తూప్రాన్ తహసీల్దార్ ఎస్.విజయలక్ష్మీ



నవతెలంగాణ-తూప్రాన్

మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి ఏటా జనవరి 25న ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులచే ఓటరు అవగాహన ర్యాలీని తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి శనివారం నిర్వహించారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తా నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు భారత ఎన్నికల సంఘం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే హక్కు ప్రతి భారతీయుడికి ఉందని, ఓటు హక్కును ఉపయోగించుకొని మంచి పరిపాలకులను ఎన్నుకోవాలని, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వాలను ఎన్నుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుటకు భారత ఎన్నికల సంఘం కల్పించిన ఓటు హక్కే ప్రధాన ఆయుధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. భారతీయులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పర్వతి సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ ఎం.ప్రభుదాస్, ఆర్ఐ ప్రేమ్ కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పోలీసులు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సభ్యులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి




నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురలపాక సంఘం పరిధిలో మొదటి పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగిసిపోతున్నందున కౌన్సిల్ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్‌తో పాటు పలు వార్డుల కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. తొలిసారి మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని నర్సారెడ్డి కొనియాడారు. వారి కృషితోనే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు అందుకోగలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, చింతా రవీందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ బాణాపురం రాజు, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- ఆర్డిఓ మైపాల్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డిఓ మైపాల్ రెడ్డి అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో ఆర్డిఓ మైపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులచే పట్టణంలో పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు విధిగా ఓటర్ నమోదు చేసుకోవాలని అలాగే ప్రతి వాలంటీర్ ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రజలను చైతన్యం చేయాలని ఓటు హక్కు పొందిన ప్రతి యువత తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని దీని ద్వారా సమర్థవంతమైన పాలకులను మనమే ఎన్నుకొనే గొప్ప అవకాశాన్ని రాజ్యాంగం మనకు కల్పించిందని దాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ఆయన గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులచే ఓటర్ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, ఎస్ఐ లింగం, ఆర్ఐ మమ్మద్ ఫైజల్, నాయకులు మాచునూరి రాజు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గీతా స్కూల్లో భిన్న సంస్కృతుల్లో వినూత్న ప్రదర్శన



నవతెలంగాణ-తూప్రాన్

భారత దేశం బహు మతాలకు, భిన్న సంస్కృతులకు, భాషలకు నిలయమని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండేది భారత దేశమని తూప్రాన్ గీత స్కూల్ విద్యార్థులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా హైస్కూల్లో విశ్వవనంలో విరబూసిన శాంతి పుష్పమని, ఖండాంతరాలకు వినిపించే స్ఫూర్తి గీతమని, కోట్లాది హృదయాల త్రివర్ణ సంగమమని, మతాలు వేరైనా మనుషులంతా ఒకటేననే భావన స్ఫురించేలా తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు అన్ని మతాలను ప్రతిబింబించే చిహ్నాలతో పాఠశాల మైదానంలో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు.76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సుమారు 300 మంది విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణ రావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు అభినందించారు.

నాటి అమరవీరుల సాక్షిగా పోరాటాలు కొనసాగిస్తాం

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం



నవతెలంగాణ-మెదక్ టౌన్ : సీపీఎం రాష్ట్ర మహాసభల పురస్కరించుకొని కేవలం కిషన్ సమాధి పొలంపల్లి నుంచి అమరవీరుల జ్యోతి ప్రారంభమై మెదక్ పట్టణానికి చేరుకొని పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కిషన్ విగ్రహానికి పూలమాలను వేసి సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలకు జ్యోతితో సీపీఎం నాయకులు తరలివెళ్లారు. ఆల్ ఇండియా మహాసభల్లో జ్యోతిని అందజేయడం జరుగుతుందిని సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం అన్నారు. మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చలు జరుగుతున్నాయని, దేశంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇలాంటి సమస్య సమస్యల మీద సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.

బొజ్యతండాలో ఆర్థికసాయం



నవతెలంగాణ- శివ్వంపేట :

బాధిత కుటుంబాలకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. మండల పరిధిలోని బొజ్యతండాలో గుండెపోటుతో మరణించిన జెమిని కుటుంబాన్ని శనివారం పరామర్శించి, విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా తన స్వంతంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడంతో బాధితులకు కొండంత సహకారాన్ని అందించినంత సంతోషం కలుగుతుందన్నారు. ప్రస్తుత సామాజిక సేవలే కాకుండా భవిష్యత్‌లో ప్రతి బాధిత కుటుంబానికి మరింత సహాయ, సహకారాలను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వారాల గణేష్, కముల్యయ్యగారి వెంకటేష్,వంజరి గౌరీశంకర్, షేక్ అలీ, ఇసారపు రాజుగౌడ్, ఇసుగారి అరుణ్, లస్కర్ ఆంజనేయులు, తండా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో యువకుని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-చిన్నశంకంపేట

చెరువులో ప్రమాదవశాత్తు ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని గవ్వలపల్లి మధిర గ్రామం అగ్రహారంలో శనివారం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం కంతి యాదగిరి చిన్న కుమారుడు శంకర్ (23)కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మరణానికి కారణాలు తెలియాల్సి ఉన్నదని తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నారాయణ తెలిపారు.

గీత కార్మికుల కోసం కాటమయ్య రక్షణ కవచం



- సేఫ్టీ మోగు తో గీతా కార్మికులకు రక్షణ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గీత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షణ కవచం గీతా కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది రక్షణ కవచంగా నిలుస్తుందని రక్షణ కవచం ట్రైనర్లు జాగిరి అంజి గౌడ్, పొన్నం వెంకటేష్ గౌడ్, తోడేటి జితేందర్ గౌడ్, అనగొని నర్సింహులు గౌడ్‌లు తెలిపారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ఎల్లమ్మ తాటి వనములో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం(సేఫ్టీ మోగు)పై అవగాహన కల్పించి మాట్లాడారు. సిద్దిపేట బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృషి మేరకు గీతా కార్మికులకు ఒక వరం లాగా కాటమయ్య రక్షణ కవచాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గీత కార్మికుల కోసం రక్షణ కవచం పథకం తీసుకురావడం పట్ల కార్మికులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డివిజన్ పరిధిలోని రాజగోపాలపేట, నర్మెట్ట, రాఘవపూర్, జక్కాపూర్, చింతమడక, వెల్కటూరు, తదితర గ్రామాల గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గాన్ని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రగతి నివేదిక బుక్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు రుణపడి ఉంటామని, మాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్, జకియోద్దిన్ ,మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట్ గ్రామానికి చెందిన నీల యాదగిరి గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమాకు సంబంధించిన రూ.2 లక్షల చెక్కును మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి మృతుడి భార్యకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకట్ రెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు దేవగనిక నాగరాజు, నాయకుల కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ట్రెండ్స్ షోరూం ఆధ్వ ర్యంలో ప్రత్యేకంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ వరదరాజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్నటువంటి కళా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీ పరీక్షలు ఉపయో గపడతాయని అన్నారు. ఈ పోటీ పరీక్షల్లో 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ప్రథమ స్థానంలో ఎస్ రుచిత, ద్వితీయ వి మహేశ్వరి, తృతీయ ఏ శృతి, లు బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం చంద్ర భాను, ఉపాధ్యాయులు ప్రభాకర్, మహేష్, శిరీష, సంపత్, చంద్రారెడ్డి, రవి,మల్లేశం, నర్సింలు ,శ్రీనివాస్ రెడ్డి, రఫత్ ,ప్రశాంత్, కవిత, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుపల్లి విద్యార్థులకు షూస్ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామ ప్రాథమి క పాఠశాలలో చదువుతున్న 27 మంది విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి అర్థిక సహకారంతో ఉచితంగా షూస్ పంపిణీ చేశారు. వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల కోసం స్వంత ఖర్చులతో వస్తువులను అందజేయడం అభినందనీయమన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ లు ప్రధానోపా ధ్యాయులు వీరారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు రమాదేవి,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల

వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం యాసంగికి రైతు భరోసా కొరకు 2025 జనవరి 1 వరకు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన మండల రైతులు అర్హులని చేర్యాల మండల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ లతోపాటు పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం ను ఏఈఓ కు అందజేయాలని తెలిపారు. గతంలో పెట్టుబడి సాయం పొందిన రైతుల బ్యాంకు, అకౌంట్ నెంబర్ ఏమైనా మార్పులు ఉంటే బ్యాంకు అకౌంట్ నెంబర్ మార్పుకు కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో రైతు బంధు పొందిన రైతులు తిరిగి దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు.

నంగునూరు : రైతు భరోసా పథకం కింద 31-12-2024 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు, ఇది వరకు పాస్ పుస్తకం వచ్చి రైతు భరోసా,రైతు బంధు పథకం కింద దరఖాస్తు పెట్టుకోని రైతులు నేటి వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ తెలిపారు. రైతు భరోసా పథకం కింద అకౌంట్ నెంబర్ మార్పులు లేదా వేరే కారణాలతో ఎకౌంట్ నెంబర్లను మార్చాలనుకునే రైతులు కూడా 26-1-2025 వరకు దరఖాస్తు నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారం మీద రాసి ఇవ్వగలరని చెప్పారు.

బెక్కల్ హుండీ ఆదాయం రూ.1,50,418



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కించినట్లు ఆలయ ఈవో విశ్వనాథ శర్మ, శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా కోటిలింగాల సేవా సమితితో ఉండి లెక్కించినట్లు ఆయన తెలిపారు. మార్చ్ 2024 నుండి 25 జనవరి 2025 వరకు హుండీ లెక్కించడంతో రూ.1,50,418 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా కొబ్బరికాయ వేలానికి రూ.36,500, ప్రసాదం వేలానికి రూ.4732, ఆదాయం వచ్చినట్లు తెలిపారు, ఇట్టి ఆదాయాన్ని దూల్మిట్ట ఎస్బిఐ బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల వితరణ

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని నాచారం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ శాల ఉపాధ్యాయులు సొంత ఖర్చుతో తమ విద్యార్థులకు ఏకరూప దుస్తువు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడు తూ ఏకరూప దుస్తుల్లో తమ విద్యార్థులను చూసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువు పాఠశాల పట్ల ఆసక్తి కలగాలని ఈ చిరు ప్రయత్నం చేశామని తెలిపారు. ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

18ఏండ్లు నిండిన వారు ఓటుకు నమోదు చేసుకోవాలి

- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



















నవతెలంగాణ-సిద్దిపేట

18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, నూతన ఓటరు అప్లై కోరకు ఫాం-6 నింపాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రజలకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యలయంలో నిర్వహించిన 15వ ఓటరు దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్రస్ తారుమారు కోరకు ఫాం-8 ఇతరత్ర ఓటరు అప్లై ప్రక్రియ, చేసుకునే విధానాన్ని యువతి యువకులను అడుగుతు తెలిపారు. ఈసీఐ సూచించిన ఆన్లైన్‌లో లేదా బూత్ లేవల్ అదికారులను సంబంధిత పత్రాలు ఇచ్చి ఓటరు అప్లై చేసుకోవాలని యువతను కోరారు. నేటి తరం యువతకు ఓటు యొక్క విలువ, ఎలక్షన్ ప్రక్రియ గుర్చి తెలపాలని అధికారులకు సూచించారు. ఓటు యొక్క ప్రాముఖ్యత నేటితరం యువత తెలుసుకోవాలని, ప్రలోభాలకు గురికా కుండా ఏక్కడ ఏ పరిస్థితుల్లో ఉన్నా ఓటు హక్కు వినియో గించుకోవాలని సూచించారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించా రు. అనంతరం ఓటరు దినోత్సవం పురస్కరిం చుకుని వివిధ పాఠశాల, కళశాలలో నిర్వహించిన వ్యాసర చన, ఉపన్యాస పోటీలు, మున్సిపల్ కార్యలయంలో నిర్వ హించిన ముగ్గుల పోటిలో పాల్గొని విజేతలుగా నిలిచిన మహిళలకు, గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బిఎల్ఓ లకు, ఈ కార్యక్రమం నిర్వహణకు కృషి చేసిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సదానం దం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ల్యాండ్ అక్యుయేషన్) గీత, తహసీల్దార్లు వెంకటేష్, సలీం, మున్సిప ల్ కమీషనర్ అశ్రీత్ కుమార్, డిగ్రి కళశాల సిబ్బంది పాల్గొన్నారు.

నంగునూరు: ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధామని నంగునూరు తహసీల్దార్ జి.సరిత అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం నంగునూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్‌తో కలిసి పాల్గొని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి వివేకానంద విగ్ర హం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ జనవరి 1వరకు 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, జయసూర్య, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..ప్రభుత్వ అధికారుల ఆదేశానుసారంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నంగునూరు శాఖ గ్రంథాలయం పాఠకులచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి, ఓటు ఆవశ్యకతను లైబ్రేరియన్ ఉమాపతి వివరించారు. ఓటర్లు డబ్బులకు, మందుకు లొంగకుండా ప్రతి ఒక్కరు నిక్షేపాతంగా ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యం నిబద్దతతో ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, బాలకిషన్, మహేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చేర్యాల : పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్యం, ఎన్నికలపై అవగాహన కల్పించాలని జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత అన్నారు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి బోజు నరేశ్ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన మాక్ పోలింగును సందర్శించి ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం అని,18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని, దీనిని భాద్యతగా ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అనుష, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

దుబ్బాక: ఓటు హక్కు వజ్రాయుధం వంటిది. అంతటి శక్తి కలిగిన ఓటును డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకులోనై అమ్ముకోవద్దు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఓటేసి సమ సమాజాన్ని నిర్మించడంలో ప్రతీ ఓటరు భాగస్వాములు కావాలి" అని దుబ్బాక మండల తహసీల్దార్ ఈ.సంజీవ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ అన్నారు. 15 వ 'జాతీయ ఓటరు దినోత్సవాన్ని' పురస్కరించుకొని శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా రెవిన్యూ, మున్సిపల్,విద్యా,పోలీసు శాఖల సంయుక్తంగా ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ భారీ ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో ఎంఈఓ జోగు ప్రభుదాస్,ఆర్ఐ లు నరసింహారెడ్డి,నరేందర్,ఆయా శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మిరుదొడ్డి : ఓటు హక్కును 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరి కిరణ్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు నుంచి ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కొండల్ రెడ్డి రాజ్ కుమార్ తాసిల్దార్ సిబ్బందితోపాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు తో పాటు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వద్దకు విద్యార్థులు అధ్యాపకులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏజే రహీం, ఎంపీడీవో రామ్మోహన్, సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఈసీ పరశురాం, ఆర్ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: ప్రభుత్వ మహిళా కళాశాల గజ్వేల్‌లో జాతీయ ఓటర్ దినోత్సవం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల రెవెన్యూ శాఖ ఉప తహసిల్దార్ భాస్కర్. హజరై మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రభుత్వ పాలనా శాస్త్రం రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థినులకు బహుమతుల ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధమని, విచక్షణతో ఉపయోగించాలని, విద్యార్థులు సామాజిక బాధ్యతగా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కమలా క్రిస్టియన్, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ డాక్టర్ బి మురళీధర్ డాక్టర్ కే సుజాత, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్: ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటే వజ్రాయుధం ప్రజాస్వామ్యంలో ప్రజలే కీలకమని వయోజనలకు ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కును భారత పౌరులు అందరు కలిగి ఉండాలని దౌల్తాబాద్ తహసీల్దారు చంద్రశేఖర రావు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి ఓటే కీలకమన్నారు. వయోజనులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.అలాగే గ్రామంలో వృద్ధ ఓటర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు, డిప్యూటీ తహసిల్దార్ జహీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్గల్: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్విహిమచినట్లు కళాశాల ప్రిన్సిపల్ జీ.భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎలక్షన్ కమిషన్ జారీ చేసినటువంటి ప్రతిజ్ఞను చేశారు. విద్యార్థులకు 'జమిలి ఎన్నికలు' అంశం పై వ్యాసరచన పోటీని నిర్వహించారు. విద్యార్థులు ఓటు ప్రాధాన్యతపై పోస్టర్లు తయారు చేశారు. ఓటు అవగాహనపై సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు మెటారైజియం

నవతెలంగాణ-తొగుట



కత్తెర పురుగు నివారణకు రసాయనిక మందులు పిచికారి చేయకుండా జీవ శిలీంద్రం మెటారైజియం అనేసిఫోలియ వినియోగించుకోవాలి వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున అన్నారు. శనివారం మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి రైతు మెట్టు మల్లయ్య మొక్కజొన్న సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రంలో మెటారైజియం అనేసిఫోలి యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలు ప్రధానంగా ఆశించే కత్తెర పురుగు, కాండం తొలుచు పురుగు పంట వేసిన 15 రోజుల నుండి పంట కోసే కంకి దశ వర కు ఆశిస్తుంద న్నారు. ఆర్థిక నష్ట పరిమితి దాటి నప్పుడు రసాయనిక మందులు పిచికారి చేయకుండా మెటారైజియం అనేసిఫో లియ అను జీవ శిలీంద్రంను పిచికారి చేసినప్పుడు పురుగు శరీరంపై పడి కణజాలల్లో చొచ్చుకుపోయి అక్కడ శిలీంద్రం గా వృద్ధి చెందుతుంది, పురుగులో ని శక్తి అంతా లాక్కోవ డంతో పురుగు నీరసించి చనిపోతుంది. మెటారైజియం అనేసిఫోలియ శిలీంద్రం ద్రావణం 5 ఎం.ఎల్ లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల ద్రావణాన్ని మొక్కలు పూర్తి గా తడిసే విధంగా పిచికారి చేసుకోవాలి. ఈ జీవ శిలీంద్రం ద్వారా పర్యావరణానికి, మనుషులకు ఎటువంటి హాని కలగదను అన్నారు. జీవ శిలీంద్రం వినియోగించేటప్పుడు రైతులు జాగ్ర త్తలు పాటించాలని సూచించారు. పిచికారి చేసిన ఐదు రోజుల వరకు ఎటువంటి శిలీంద్ర నాసిని మందు వాడరాదని తెలిపారు.

విజయ దుందుభి మోగించిన పాలిటెక్నిక్ విద్యార్థులు

నవతెలంగాణ-నంగునూరు



ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సావాల్లో నంగునూరు మండలం రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 66 మంది విద్యార్థులు పలు క్రీడాంశాలలో పాల్గొని విజయ దుందుభి మోగించినారు. ఇటీవల గజ్వేల్‌లోని ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించిన సంగతి తెలిసిందే. కళాశాలలో వ్యక్తిగత ఛాంపియన్‌గా బి. అక్షిత నిలవడమే కాకుండా, బాలికల విభాగంలో ఖో ఖో, టేబుల్ టెన్నిస్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, 4ఐ400 మీటర్లు రిలే పరుగు పందెంలో మొదటి స్థానాన్ని, బ్యాడ్మింటన్, హై జంప్, 100, 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానాన్ని, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే బాలుర విభాగంలో కబడ్డీ, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ లో ప్రథమ స్థానాన్ని, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హై జంప్, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో రెండవ స్థానాన్ని, చెస్, 100 మీటర్ల పరుగు, డిస్కస్ త్రో లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కళాశాల చరిత్రలో అత్యధిక పతకాలు సాధించడమే కాకుండా హైదరాబాద్ లోని రామంతపూర్ లో ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 16 మంది విద్యార్థినులను,13 మంది విద్యార్థులను ఆ కళాశాల ప్రధాన ఆచార్యులు ఏ. గోవర్ధన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు బి. అభినవ్, వై. రాజు, సయ్యద్ షెహబాజ్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని శుభాకంక్షాలు తెలియజేశారు

పలు పాఠశాలల్లో విద్యార్థులతో మాక్ పోలింగ్



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణాకర్ రెడ్డి ,ఆధ్వర్యంలో జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాక్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులే అభ్యర్థులుగా, నిలబడడంతో మరికొంతమంది విద్యార్థులు అధికారులుగా విధులను నిర్వర్తించి, ఓటు వేసేటప్పుడు ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటు వేసేందుకు లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నంగునూరు: విద్యార్థులను మంచి ఓటర్స్‌గా, సిటిజన్స్‌గా తయారు చేసి మంచి డెమోక్రసీని పెంపొందించేందుకు మాక్ ఎలక్షన్స్ ఎంతగానో దోహదపడుతాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.జానయ్య ఆకాంక్షించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నంగునూరు మండలం అక్కెనపల్లి మోడెల్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా విద్యార్థుల చే నామినేషన్లు దాఖలు చేయడం ఉపసంహరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికి మాక్ ఎన్నికల నిర్వహణ తమకు ఎంతో ఉపయోగపడిందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జానయ్య మాట్లాడుతూ సాధారణంగా జరిగే ఎలక్షన్స్ మాదిరిగానే విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందని, ఈ ఎలక్షన్స్ లో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు.

ములుగు : గజ్వేల్ స్నేహ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ గోలి సంతోష్ ఆర్థిక సహకారంతో జెడ్పీహెచ్ఎస్ ములుగులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మాక్ పోల్(మాదిరి ఎన్నికలు) నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై , ఎన్నికలపై అవగాహన కల్పించడానికి పాఠశాలలో మాక్ పోల్ నిర్వహించారు. నమూనా బాలేట్ పేపర్లు ముద్రించి పాఠశాల ప్రతినిధిని,తరగతుల ప్రతినిధులకు ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులు ఈ ప్రక్రియలో పాల్గొనడం ద్వారా తమకు ఎన్నికలపై పూర్తి అవగాహన వచ్చిందని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. మాక్ పోల్‌లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు.





అంకిత భావంతో పని చేశా..

- వార్డు అభివృద్ధిలో సిబ్బంది కృషిని మరువబోను
- కౌన్సిలర్ నిమ్మ రజిత

నవతెలంగాణ-దుబ్బాక



"వార్డు అభివృద్ధికి కోసం అహర్నిశ లు అంకితభావంతో పనిచేశాను. మున్సిపల్‌లోనే ఒకటో వార్డ్‌ను అన్ని విధాల అభివృద్ధి చేశాము. ఇందుకు మున్సిపల్ అధికారులు,సిబ్బంది చేసిన కృషిని మరువబోను.తనకు ఇంతటి గుర్తింపు మీ వల్లే." అని ఒకటో వార్డ్ కౌన్సిలర్ నిమ్మ రజిత అన్నారు. ఈ ఐదేళ్లుగా తమ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మున్సిపల్ సిబ్బంది సేవలను కొనియాడారు.వారి సేవలను గుర్తిస్తూ శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని కౌన్సిలర్ నిమ్మ రజిత స్వగృహంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ ఎస్.వై.గిరి హాజరై..మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్,మున్సిపల్ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బీ.ప్రవీణ్ కుమార్,ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ యం.దిలీప్ కుమార్,మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.

గుట్ట కింద జాతర ఏర్పాట్లు పరిశీలన

- మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు

నవతెలంగాణ-తొగుట



మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో మాఘం అమావాస్యను పురస్కారించుకొని జాతర కొన సాగనుం ది. తరతరల నుంచి ఆనవాయితీ కొనసాగుతున్న వెంకటేశ్వర గుట్ట వద్ద జాతర, ఊరేగింపుగా వెళ్ళిన ఎడ్ల బండ్లు అక్కడ ఉన్న ఆల యాల చుట్టూ తిరుగుతాయి. బండ్లు తిరిగేందుకు ఇబ్బందిగా మల్లన్న గుడి ముందు దారికి అడ్డంగా ఉన్న బండరాయిని తొలగించారు. జాతర కు ఎడ్ల బండ్లకి త్రోవకి సంబంధించిన ఏర్పాట్లను మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బండారు స్వామి గౌడ్ పరిశీలించారు. త్రోవ కోసం అధికారులతో మాట్లాడి ఎడ్లబండ్లను తిరగడానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో మిద్దె రామకిష్టయ్య, పాత్కుల లక్ష్మణ్, అక్కరం నాగరాజు, ఓలపు యాదగిరి, పులిగారి ఎల్లం, వడ్ల మల్లేశం, మోదీన్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట

(ఆటవెలది పద్యాలు)

మూడు రంగులున్న మువ్వన్నె జెండాలు
ఎర్రకోటనుండి యెగిరి గగన
మంత తిరిగి పల్లెలంత నింపే కీర్తి
భావిపౌరులార బాలలార


దేశభక్తి తోడ దేశరక్షణకయి
పోరునంత సల్పి భుజబలాన
ముష్కరులను తరిమి మురిసె వీరజవాను
భావిపౌరులార బాలలార

శాంతి, సత్య ధర్మ సహనములను తెల్ప
జగతినంత చదివి చర్చపెట్టి
కదిలి నడిచినాడు కలమునాంబేద్కరు
భావిపౌరులార బాలలార

భారతావనినందు భవ్య చరితనొంద
రచన చేసినారు రాజసమున
గ్రంథమొచ్చినంత ఘనమునైరావత
భావిపౌరులార బాలలార

గడప గడపనందు గణతంత్ర పర్వంబు
ప్రజల దేశభక్తి పరిఢవిల్లు
తిరిగినంత చోటు త్రివర్ణ శోభలు
భావిపౌరులార బాలలార

ఉంద్రాళ్ళ రాజేశం, సిద్దిపేట



నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 26 జనవరి 2025 | www.navatelangana.com

పాల పోటీల్లో పాల్గొన్న పాడి రైతులు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట్ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడి రైతులకు పాల పోటీని నిర్వహించారు. ఈ పోటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పాడి రైతులను ప్రోత్సహించడం అని గోపాల మిత్ర సూపర్వైసర్ భాస్కర్ గౌడ్ తెలిపారు. ఈ పోటీలో భాగంగా పాడి రైతు కుర్మ అశోక్ ఆవు ఉదయం పుట 7.9 లీటర్ల పాలను ఉత్పత్తి చేయడంతో ప్రథమ స్థానంలో నిలిచింది. నీల హరి యొక్క ఆవు 7.8 లీటర్ల ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో గొల్ల శంకర్ యొక్క ఆవు 6 లీటర్ల ఉత్పత్తిలో తృతీయ స్థానంలో నిలిచింది. పోటీలో గెలుపొందిన పాడిరైతులకు భాస్కర్ గౌడ్ చేతులమీదుగా బహుమతులను ప్రదానం చేసారు. ఈ పోటీలో పాల్గొన్న రైతులకు ప్రోత్సాహకంగా మినరల్ మిక్సచర్, క్యాల్షియం ద్రావణంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర ఆంజనేయులు, పాల కేంద్ర నిర్వాహకులు నీల వెంకటేష్, పాడి రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి



నవతెలంగాణ-కొండపాక

విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణ గల విద్యను అందించాలని కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాల ఏఏపిసి చైర్ పర్సన్ రజిత అన్నారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయురాలు మమత రూ.8 వేల విలువగల టై, బెల్టులను విద్యార్థులకు అందజేశారు. అలాగే విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి రూ.6వేలు విలువైన బహుమతులను ఇదే పాఠశాలలో పనిచేస్తున్న పద్మ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బైరయ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



నవతెలంగాణ-కొండపాక

ఉద్యోగ ఉపాధ్యాయుల సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పట్నం భూపాల్ డిమాండ్ చేశారు. శనివారం కొండపాక మండలం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయలను చెల్లించాలని, పీఆర్సీ నివేదిక తెప్పించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మట్టపల్లి రంగారావు, రాష్ట్ర కన్వీనర్ లింగ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కన్నోజు అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విట్టల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాజయ్య సేటు విగ్రహానికి భూమి పూజ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ లో నేతి చిన్న రాజయ్య సేటు విగ్రహానికి శనివారం భూమి పూజ గజ్వేల్ ప్రముఖులు నిర్వహించారు. ఇందిరా పార్క్, కోట మైసమ్మ రోడ్డు మార్గంలో ఆయన విగ్రహం ఉండాలని ఆయన కుమారుడు మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, ఆయన మనుమడు నేతి చిన్న సంతోష్ నిర్ణయం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విగ్రహానికి భూమి పూజ గజ్వేల్ ప్రముఖుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ మేజర్ గ్రామపంచాయతీకి 20 ఏండ్లుగా సర్పంచ్గా, ఒక దఫా ఎంపీపీగా పని చేసి ప్రజా నాయకులుగా గుర్తింపు పొందిన తమ తండ్రి రాజయ్య విగ్రహానికి ప్రముఖులు వచ్చి భూమి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి



నవతెలంగాణ-నంగునూరు

చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మత్స్యకారుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఇలా ఉన్నాయి..నంగునూరు గ్రామానికి చెందిన కన్నారం జంపయ్య (45) అనే వ్యక్తి శనివారం అక్కెనపల్లి మోయతుమ్మెద పెద్ద వాగులో చేపల వేటకు వెళ్ళాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ తీగ అతని చేతికి తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య యాదవ్వ కుమారులు రాజు, ప్రశాంత్,కుమార్తె ప్రత్యూష ఉన్నారు. రాజగోపాల్ పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ అన్ని పథకాలు అందుతాయి



నవతెలంగాణ-గజ్వేల్

సంక్షేమ పథకాలకోసం ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులందరికి అన్ని పథకాలు ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గజ్వేల్ లో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు గ్రామసభలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అధికారులు పథకాలను అందిస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామ సభలలో వార్డు సభలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందజేస్తామని అన్నారు.

విహారయాత్రలో డిగ్రీ కళాశాల విద్యార్థినులు




నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అనుమతితో కళాశాల విద్యార్థినిలు క్షేత్ర పర్యటనలో భాగంగా హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ సచివాలయం, హైటెక్ సిటీ లోని లిటరరీ ఫెస్టివల్ ను సందర్శించారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులకు విద్యతోపాటు విజ్ఞానం కూడా అవసరమని విజ్ఞానాన్ని సముపార్జించడం వలన విజయ లక్ష్యం చేరుకోవడానికి ఇది ఒక వేదిక అని వివరించారు. ఈ విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థినులతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, ప్లేస్మెంట్ కన్వీనర్ డాక్టర్ శోభారాణి ,జెవీఆర్ అర్చన, తదితరులున్నారు.

సుందరయ్య జీవిత చరిత్ర ప్రభావంతో పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట

చదువుకుంటున్న సమయంలో పుచ్చలపల్లి సుందరయ్య జీవిత చరిత్ర పుస్తకాలు నాపై ప్రభావం చూపాయి. ప్రజా సమస్యల పోరాటాల కోసం ఎర్రజెండా పట్టుకున్నాను. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం మొదట 1992లో సీపీఐ పార్టీలో చేరాను. అనంతరం 2007లో సీపీఐ(ఎం) పార్టీలో చేరి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటి వరకు పోరాటం చేస్తూనే ఉన్నాను. బీడీ కార్మికుల కు వేతనాల కోసం, మల్లన్న సాగర్ భూ బాధితుల ధర్నాలలో, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ఇతర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నుండి ఏ పిలుపు వచ్చిన, స్థానికంగా ఏ సమస్యలు నా దృష్టికి వచ్చిన పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నాను. మల్లన్న సాగర్ భూ బాధితుల కోసం తమ్మినేని వీరభద్రం చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న సంఘటన ఇప్పటికీ గుర్తుకు వస్తుంటది. రైతు చట్టాలకు వ్యతిరేకంగా చేసిన రాస్తారోకులో, పేదలకు ఇండ్లు కావాలి, ఇళ్ల స్థలాలు కావాలి అని కలెక్టరేట్ ముందు చేసిన ధర్నాలో నాపై కేసులు అయ్యాయి. సిపిఐఎం పార్టీలో సభ్యత్వం తీసుకున్న తర్వాత, మొదట సిద్దిపేట డివిజన్ కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టార. సిపిఐఎం దుబ్బాక డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులుగా, జిల్లా ఏర్పడిన నాటినుండి నేటి వరకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేస్తున్నాను. సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా, ప్రస్తుతం సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుతం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాను. 2001 - 2006 వరకు రుద్రారం గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవలు అందించాను. 2019 - 2024 వరకు నా సతీమణి మంజులత సీపీఐ(ఎం) పార్టీ గుర్తుపై గెలుపొంది ఎంపీటీసీగా సేవలందించింది. సమస్యలపై పోరాటం చేసి అవి పరిష్కారమైనప్పుడు కలిగే తృప్తి నా జీవితానికి ఎంతో హాయినిస్తుంది.

సీనియర్ ఓటర్, నూతన ఓటర్లను విస్మరించిన అధికారులు





నవతెలంగాణ-మద్దూరు

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మద్దూరు, తహసిల్దార్ కార్యాలయం అధికారులు సీనియర్ ఓటర్, నూతన ఓటర్లను విస్మరించారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది జాతీయ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసేవారు. అలాగే సీనియర్ ఓటర్ను సన్మానం చేసి నూతన ఓటర్లకు పూలు ఇచ్చి ఆహ్వానం పలికే ఆనవాయితీ ఉంది. కానీ మద్దూరు తహసీల్దార్ కార్యాలయం అధికారులు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు వ్యాసరచన పోటీల నిర్వహణ, సీనియర్ ఓటర్, నూతన ఓటర్లను సన్మానించిన దాఖలాలు ఎక్కడ కనిపించలేదు. నామమాత్రంగా జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటు హక్కు పై అవగాహన కల్పించాల్సిన రెవెన్యూ అధికారులు ఇలా నిర్లక్ష్యం చేయడం పట్ల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ ఓటర్ దినోత్సవంపై నిర్లక్ష్యం చేసిన రెవెన్యూ అధికారులపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి

- దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఇన్సూరెన్స్, మోహనాల ఫిట్నెస్ కలిగి ఉండి వాహనాలు నడపాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొన్నారు.

అక్రమంగా నా భూమిని కబ్జా చేశారు



నవతెలంగాణ-సిద్దిపేట

రాజకీయ నాయకుల ప్రోత్సాహం, అండదండలతో తన భూమిని అక్రమంగా కబ్జా చేశారని మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి కుమారుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 8/1లో నాకు 7 ఎకరాల 31 గుంటల భూమి ఉన్నదని, అదే గ్రామానికి చెందిన మేక సంతోష్ రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో భూమిని కబ్జా చేశాడని తెలిపారు. తన రాజారెడ్డికి చెందిన ఆస్తి వారసత్వంగా తనకు వచ్చిన భూమిలో గత కొన్ని సంవత్సరాల నుండి తను, నా కౌలుదార్ కేశపురము కొమురయ్య అధీనంలో భూమి ఉన్నదని అన్నారు. కల్పితమైన డాక్యుమెంట్ సృష్టించి మమ్ములను మనోవేదనలకు గురి చేస్తున్నారని అన్నారు. తమకు చెందిన భూమిని అక్రమంగా భూ కబ్జా చేసుకోవడం ఏమిటని అడిగిన నా భార్య నిమ్మ అనితపై దాడి చేశారని అన్నారు. భూమి కబ్జా చేసిన వారిపై, వారికి సహకరిస్తున్న వారిపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజమైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించాలి

- బీజేపీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాల్లో నిజమైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించాలని అలా కాకుండా ఇటీవల జరిపిన గ్రామసభల్లో అనర్హుల పేర్లు జాబితాలో ప్రకటించడం పట్ల తీవ్రస్థాయిలో ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయని బీజేపీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. శనివారం రాయపోల్ తహసిల్దార్ కార్యాలయంలో అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గ్రామాలలో జరిపిన గ్రామసభలో అనర్హుల పేర్లు జాబితాలో రావడం పట్ల ప్రజలు అధికారులను నిలదీసి గ్రామసభలను అడ్డుకున్నారు. ఈ నాలుగు పథకాలలో కూడా పారదర్శకంగా నిజమైన అర్హులకే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఆర్మీ సెల్ జిల్లా కన్వీనర్ నీల చంద్రం, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, పాల్గొన్నారు.

ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకుల రౌడీల రాజ్యం



నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలన అని చెప్పి రౌడీల రాజ్యం పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎం.డి గఫూర్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం గ్రామ సభ సజావుగా నడుస్తున్న క్రమంలో ప్రజల పక్షాన 6 గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారని అడిగామని తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు తప్పుల తడకగా లిస్ట్ ఇస్తే ఇది నిజమైన అర్హుల జాబితా కాదని అధికారులను ప్రశ్నిస్తే బయట గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు అంతు చూస్తామని బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రేకుల పల్లి మల్లారెడ్డి, దేవర ఎల్లం,గోవిందారం రాజు,ఆరుట్ల సూర్యకాంత్ రెడ్డి,నాంపల్లి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

స్వాప్ బదిలీల్లో దుబ్బాకకు ఆరుగురు మహిళ టీచర్లు



నవతెలంగాణ-దుబ్బాక

ఉపాధ్యాయ భార్యాభర్తల స్వాప్ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా నుంచి సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలానికి ఆరుగురు మహిళా టీచర్లు కేటాయింపబడినట్లు ఎంఈఓ జోగు ప్రభుదాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం దుబ్బాకలోని మండల వనరుల కేంద్రంలో ఇందుకు సంబంధించిన పోస్టింగ్ ఆర్డర్లను ఎంఈఓ అందజేశారు.వారి వెంట మోడల్ స్కూల్ హెచ్ఎం ఎస్.బుచ్చిబాబు,ధర్మాజీపేట కాంప్లెక్స్ హెచ్ఎం ఎండి సాదత్ అలీ,టీచర్ పవన్,సీఆర్పీ టీ.నవీన్ ఉన్నారు.

కోర్టు దిక్కరణకు పాల్పడిన సబ్ రిజిస్టర్పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

కోర్టు దిక్కహరణకు పాల్పడిన సిద్దిపేట సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ సీటీజెన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి గుండ్ల శివచంద్రం డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంస్థ ప్రతినిధులతో కలసి మాట్లాడారు. కోర్టు పరిధిలో ఉన్న సివిల్ దావ నడుస్తున్న సిద్దిపేట పొన్నాలలో గల సర్వే నెంబర్లు 174, 175, 54, 55 ఉన్నభూమిని అమ్మకూడదన్న కోర్టు ఆర్డర్ను దిక్కరించి చట్టవిరుద్ధంగా ఇతరలకు రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ విషయమై సహ చట్టం ప్రకారం ఫైల్ వివరాలు, రికార్డు తనిఖీలకు అనుమతి అడిగిన ఇవ్వకుండా సహ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూన్నారని మండిపడ్డారు. కోర్టు కంటెమ్ట్ కింద సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం సింగాటం ప్రాథమిక పాఠశాలలో గౌరవ మండల విద్యాధికారి వై కృష్ణ స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల కాలమానిని ఆవిష్కరించారు. కృష్ణ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి ఈ పాఠశాలలో నిర్వహించినటువంటి కార్యక్రమాలు విద్యార్థి ఫోటోతో ప్రతి విద్యార్థికి క్యాలెండర్ అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇదేవిధంగా సమాజ సహకారాన్ని పాఠశాలలో భాగస్వామ్యం చేయాలని, ప్రభుత్వ పాఠశాలాల లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నా రని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి సంతోష్, ఉపాధ్యాయులు జానకిరామ్ రెడ్డి , పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ-కోహెడ

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య అన్నారు. శనివారం మండలంలోని బడి బయటి పిల్లలను క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బడిఈడు పిల్లలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6-14 ఏండ్ల చిన్నారులను ఎలిమెంటరీ స్థాయి విద్యార్థులు, 15-19 ఏండ్ల పిల్లలను సెంకండరీ స్థాయిగా, వలస కార్మికుల పిల్లల గుర్తింపు అనే మూడు విభాగాల్లో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒడిశా, చత్తీస్ఘడ్ రాష్ట్రాల నుంచి మండలంలో ఇటుక బట్టీల వద్ద పనిచేయుటకు వలస కార్మికుల పిల్లలు వచ్చినట్లు తెలిపారు. అలాగే వర్క్సైట్ పాఠశాలలను నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు వెల్ది రాజేశం, మైథం రాజు, వేముల చంద్రమౌళి, బండి రాజు, బోయిని సంపత్, ఆకారపు నిర్మల, బుర్ర శ్రీనివాస్, ఉరుమడ్ల వంశీధర్, తదితరులు ఉన్నారు.

ఖైదీలు జైలులో సత్ప్రవర్తనతో ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి



నవతెలంగాణ-సిద్దిపేట

ఖైదీలు జైలులో సత్ప్రవర్తనతో ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి సూచించారు. శనివారం హై కోర్ట్ అదేశాల ప్రకారం జిల్లా న్యాయసేవాధికారసంస్థ అధ్వర్యంలో జిల్లా జైలులో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం, ఖైదీల హక్కుల గురించి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు అరెస్ట్ చేస్తే కారణం ఆడగవచ్చని తెలిపారు. మహిళలను క్రిమినల్ కేసుల్లో రాత్రి పుట అరెస్ట్ చేయవద్దని, మహిళా ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చేయాలని తెలిపారు. ఖైదీలు న్యాయవాదిని పెట్టుకోలేని స్తోమత లేకపోతే, లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సెల్ నుండి న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైదీలు ఏదైనా న్యాయపరమైన సలహా కోసం 15100 కి కాల్ చేయగలరని చెప్పారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి మాట్లాడుతూ ఖైదీలకు అన్ని వసతలను కలిపించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని తెలిపారు. ఖైదీలకు ములకత్తు టైము ఉంటుదని, ఖైదీలు వారి యొక్క బంధువులకు ఉత్తరాలు వ్రాసుకునే హక్కు ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు బాలయ్య, జైలు సూపరింటెండెంట్ వికాస్, జైలు సిబ్బంది, న్యాయసేవ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల్లో రూ.10 లక్షల నిధులతో అభివృద్ధి





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో శనివారం రూ.10 లక్షల నిధులు కేటయించి సీసీ రోడ్లు వేయిస్తున్నామని మున్సిపల్ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అన్నారు. శనివారం వార్డులో సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజల సహకారం తో ముందుకు వెళ్తామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వీడ్కో సభలో మాట్లాడుతూ ఐదు ఏండ్లుగా ప్రజలు తనకు సహకారం చేశారని వారు సహకారం మరువలేనన్నారు.

ఐదో వార్డులో..గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ నేతృతంలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్లకు భూమి పూజ చేసినట్లు ఆమె తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఎంతో సహకారం అందించినట్లు ఆమె గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజకీయాల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తామని ఆమె పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అదే పంతను కాంగ్రెస్ కొనసాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పలు ప్రముఖులు పాల్గొన్నారు.


యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ





నవతెలంగాణ-గజ్వేల్

శనివారం గజ్వేల్ డివిజన్ ఆఫీసులో డీఈ భాను ప్రకాష్, గజ్వేల్ ఏడీ జగదీష్ , ములుగు ఏడీ శ్రీనివాస్, ఏఈ మారుతి, ఏఈ బాబయ్య చేతుల మిదుగా యూనియన్ డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ కమిటీ సహాయ కార్యదర్శి రమగౌని రవికుమార్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలుపుల యాదగిరి, యాదవ్, గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శిరినేని భూపతి రాజు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరిగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభకు తరలివెళ్లిన నాయకులు







నవతెలంగాణ-దుబ్బాక

నేటినుంచి మూడ్రోజులపాటు సంగారెడ్డి పట్టణ కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ నేతృత్వంలో శనివారం దుబ్బాక మున్సిపల్ కేంద్రం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని.. తొలి రోజున భారీ ప్రజా ప్రదర్శన ,బహిరంగ సభ ఉంటుందని,ఈ మహాసభల్లో కార్మికులు,రైతులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని వెల్లడించారు. కేంద్రం అవలంభిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా..కార్మిక, కర్షకుల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను బలపరచాలని ప్రజలను కోరారు. మతం పేరుతో కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య వైశాల్యాలు సృష్టిస్తున్న వారిపై వ్యతిరేకంగా పోరాడాలని, ఎర్ర జెండా నాయకత్వంలో పోరాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై పోరాడేందుకు సీపీఐ(ఎం) నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన వారిలో సీపీఐ(ఎం) దుబ్బాక పట్టణ కార్యదర్శి భాస్కర్ కొంపల్లి, నాయకులు ఎండీ.సాజిద్, ఎల్లం, నాగరాజు, రమేష్, తదితరులు పలువురున్నారు.

కొండపాక : ఉమ్మడి కొండపాక మండలం నుంచి సంగారెడ్డిలో జరుగు సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల జయప్రదం కోసం శనివారం జరిగే బహిరంగ సభకు సంగారెడ్డి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల నర్సయ్య మాట్లాడుతూ. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని, పేదలందరికీ విద్యా, వైద్యాం, ఉపాధి, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధర, పెట్టుబడి సాయం, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగులకు భద్రత, యువతకు ఉద్యోగాలు వెంటనే అందించాలని ప్రతి ఒక్కరూ ఇబ్బందులు లేకుండా జీవించాలని మంచి సంకల్పంతో ఈ సభలు నిర్వహించబోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎర్ర జెండా నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పోరాటాల ద్వారా సాధించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కమిటీ సభ్యులు జగపతి నాగరాజు,మూడోజు కనకాచారి, బర్మ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ బహిరంగ సభకు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం కర్షకుల కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి.షఫీ, మండల కమిటీ సభ్యులు బెజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్,నరదాసు కనకయ్య ఆల్ల రమేష్, యాదగిరి, రాజు ,మల్లేశం, బిక్షపతి,మధు ,నవీన్ తదితరులు తరలి వెళ్లారు.

ఆటపాటలతో అంగన్వాడీలలో విద్యాబోధన



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యా బోధన అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంతోష అన్నారు. మండలంలోని బిక్యతండాలో ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్లు సక్కుబాయి, సుగుణ, లక్ష్మీబాయితో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష మాట్లాడుతూ ప్రతి నెలలో నాలుగో శనివారం అన్ని కేంద్రాలలో ఈసీసీఈడే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లతో పాటు బలవర్ధకరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ- చిన్నశంకరం పేట

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని తహసీల్దార్ మన్నన్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్థు నులతో కళాశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటును నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటును మించింది ఏమి లేదని నేను కచ్చితంగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో తహసీల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి పదవ తరగతి విద్యార్థిని ఐశ్వర్యకు, ద్వితీయ బహుమతి 9వ తరగతి బి. పావని, తృతీయ బహుమతి 9వ తరగతి సౌమ్యకు అందజేయడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాంగని యాదగిరి , రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన కలెక్టర్ కార్యాలయం



నవతెలంగాణ-మెదక్

గణతంత్ర దినోత్సవానికి ముస్తాబైన మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయము పథకాల అమలుకు సిద్ధం చేసిన అధికారులు జిల్లా కలెక్టర్ కార్యాలయం కాలం చుట్టూ అధికారులు లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ నెల 26వ తేదీ పురస్కరించుకొని ప్రభుత్వం ఘనంగా సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కింది స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.

పిల్లల భద్రత-తల్లిదండ్రుల బాధ్యత



- డిఇఓ రాధా కిషన్

నవతెలంగాణ-నిజాంపేట

పిల్లలు భద్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని డిఇఓ రాధా కిషన్ తెలిపారు. రాంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ విధంగా నడుచుకోవాలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డిఇవో అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం మరియు సాయంత్రం పూట నిర్వహించే ప్రత్యేక తరగతులలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి, ఏపీసీ చైర్మన్ ఇందిర, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ గౌస్, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ తల్లిదండ్రులు రాజు, శంకర్, వెంకటస్వామి, లయ, స్రవంతి, యమున, రాధ, హమీద, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రికెట్ పోటీలు



- ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నుంచి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. క్రీడా పోటీల శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు పది రోజులపాటు జరుగనున్నాయన్నారు. మొదటి రోజు ప్రారంభానికి నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి వస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి లక్ష 9 వందల తొమ్మిది రూపాయలు. రెండో బహుమతి 50వేల 9 వందల తొమ్మిది రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 24 టీములు హాజరు కానున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు రిజ్వాన్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, రషీద్ పాల్గొన్నారు.

మండలంలో మైనంపల్లి విస్తృతంగా పర్యటన



నవతెలంగాణ-నార్సింగి

మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు శనివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా శివనూరు అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ రుక్కుద్దీన్, గ్రామస్తుల అభ్యర్థన మేరకు నిర్మాణంలో ఉన్న పెద్దమ్మ ఆలయానికి లక్ష విరాళంగా ప్రకటించారు. అనంతరం గుగులోత్ రవికి రూ.35 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. పర్యటనలో హన్మంతరావు ఇటీవల మరణించిన పిట్ల ఎల్లం, మల్లేశం, నాగ రాజు, సత్తయ్య కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలతో బాధ పడుతున్న మాలోత్ రవిని కలిసి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా శివనూర్ అధ్యక్షుడు చాంద్ పాషా ఇటీవల మృతి చెందిన వారి గురించి తెలుపగా వారి కుటుంబాలను పరామర్శించానని తెలిపారు. బాధలో ఉన్న వారికి ఆసరా ఇవ్వడం, బాధను పంచుకోవడం తన విధిగా భావిస్తానని అన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని, పోయిన వారు ఎలాగో తిరిగి రాలేరన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉన్న వారికి ఎలాంటి లోటు లేకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. తాను, కాంగ్రెస్ పార్టీ, పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండల పరిధి గ్రామమైన శేరిపల్లి లో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ రామస్వామి గౌడ్, పూసల సునీత, మహేష్ గౌడ్ కుటుంబాలను పరామర్శించారు. జిల్లా శివనూరు లో పార్టీ ఉపాధ్యక్షుడు రాం దాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందూ యాదవ్, నాగ రాజు, రమేష్, భిక్షపతి, శంకర్ లు పాల్గొనగా శేరిపల్లి లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, చిన్న కృష్ణా గౌడ్, గోపాల్ రెడ్డి, అరుణ ప్రభాకర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-నార్సింగి

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటర్ల అవగాహనకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో భారీ మానవ హారం ఏర్పాటు చేసి, ఓటు హక్కు పై ప్రతిజ్ఞ, ఓటు హక్కు వినియోగం పై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ కరీం, ఆనంద్, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తూ ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదన్నారు. ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని సరైన విధంగా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా నిర్భయంగా ఎన్నికలలో ఓటు వేయాలన్నారు. నాయబ్ తహశీల్దార్ అనూష రెడ్డి, ఆర్ ఐ శ్రీధర్, మేఘన, ఎమ్ఎన్ఓ రామకృష్ణా, పాఠశాల ఉపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, స్వామి పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హైస్కూల్లో మాక్ పోలింగ్



నవతెలంగాణ-వెల్దుర్తి

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ఓటర్ దినోత్సవం పైన అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అన్నారు. విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించి నిజమైన పోలింగ్ ఏ విధంగా ఉంటుందో తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిష్పక్షపాతంగా రాజ్యాంగబద్ధంగా కల్పించిన ఓటు హక్కును ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాదూ..నిజమే.. ఓటర్ల ఆకలి విలువ తెలియని నేతలు

నవతెలంగాణ-తూప్రాన్

జాదూ నిజమే
అతను మహా మేధావి
మీ అవసరాలు తెలుసు
మీ ఆలోచనలు తెలుసు
మీరు ఎలా మలచబడ్డారో....
అతనికి తెలుసు....అందుకే,
మిమ్మల్ని మలుచుకోవడం
మీతో మసులుకోవడం
మత్సరియ్యటం బాగా తెలుసు.

మీ ఆకలి తెలుసు
గద్దలెక్క గమనిస్తూ
దళారీ ముసుగులో
దోచుకోవడం తెలుసు
ఆకలిని మరిచే అవసరాల్ని
సృష్టించటం వాటిని,
అందని ద్రాక్షగా ఊరించడం తెలుసు.

ఓటరువని తెలుసు
కోటరుతో పడగొట్టొచ్చని
పథకాల పసరు మందు రాసి
ప్రశ్నించకుండ పండబెట్టొచ్చని తెలుసు
ఓట్ల రాజకీయం కోసం
ఓటరు డొక్కలెండిన
మధ్యలో బ్రోకర్ బొజ్జ పెంచుడు
తెలుసు, పంచభక్ష్య పరమాన్నాలతో
పసందు విందుతో పడగొట్టుడు
తెలుసు..!!

ఇజాల పేర ఇడగొట్టుడు తెలుసు
గజాల పేర భోంచేసుడు తెలుసు
కులాల పేర కూడకుండా చూసుడు
మతాల పేర మభ్యపెట్టుడు తెలుసు
వర్గాలుగా విడగొట్టి వరాలు కురిపిస్తూ
వేడుక చూసుడు తెలుసు.

నిజమే...అతడు మహా మేధావి
ఓటరు నాడీ పట్టుకుని
తన రోగం కుదుర్చుకునే వైద్యుడు
రాజకీయ క్రీడలో ఓటురును పావుగా
చేసి, ఆడించగల జూదగాడు.
నీకు చేసిన గాయాల నొప్పి తెల్వకుండా
గమ్మత్తు, జిమ్మిక్కులతో
జాతకం మార్చుకోగల జ్యోతిష్యుడు.
జర జాగ్రత్త...... ఓటరు!!!!

పద్మ ఉప్పల,
ప్రభుత్వ ఉపాధ్యాయురాలు,
జెడ్పీహెచ్ఎస్,
వెంకటాయపల్లి,
తూప్రాన్ మండలం



మహాసభలకు బయలుదేరిన వెల్దుర్తి కార్మికులు



నవతెలంగాణ-వెల్దుర్తి : రాష్ట్ర సీపీఐ(ఎం) 4వ, మహాసభలు శనివారం సంగారెడ్డిలో నిర్వహిస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని రంగాల కార్మికులు ఎర్రజెండాలు చేత బోని సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడారు. సీపీఐ(ఎం) వలననే అన్ని రంగాల వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. కార్మికుల ఐక్యత కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. కార్మిక రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సీఐటీయూ యూనియన్ బలోపేతం చేసేందుకు నాలుగో మహాసభలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత రంగ కార్మికులు బయలుదేరా

నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం | 26-01-2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల దృశ్యమాలిక

















నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం | 26-01-2025 | www.navatelangana.com

(సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల దృశ్యమాలిక
















(సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల దృశ్యమాలిక









